



# కరపత్రం

SINCE 2014

మంగళవారం ఫిబ్రవరి 18 2025 | సంపుటి :0 | సంచిక : 127 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


# ఆ జిల్లాల్లో వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వండి




హైదరాబాద్: కొత్త రేషన్ కార్డుల జారీపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాలో వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి. సోమవారం (ఫిబ్రవరి 17) బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో పౌరసరఫరాల శాఖపై సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ నిర్వహించారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ, కొత్త కార్డుల జారీపై అధికారులతో చర్చించారు. అలాగే.. ప్రభుత్వం జారీ చేయనున్న కొత్త రేషన్ కార్డులకు సంబంధించి పలు డిజైన్లను ఆయన పరిశీలించారు.

2 లో



## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం ట్విట్టర్(ఎక్స్) వేదికగా శుభాకాంక్షలు తెలిపింది.

2 లో



## ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం: సీఎం రేవంత్

హైదరాబాద్: ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత శాఖ అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇసుక రీచ్‌లను తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు చేపట్టాలన్నారు. అక్రమార్కులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## మళ్లీ భూప్రకంపనలు వచ్చే అవకాశం.. అప్రమత్తంగా ఉండాలన్న ప్రధాని మోదీ

సోమవారం తెల్లవారుజామున దేశ రాజధాని దిల్లీ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో సంభవించిన స్వల్ప భూప్రకంపనలపై ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు.

2లో

## మేడ్చల్ హత్య కేసు.. ఐదుగురు నిందితుల అరెస్ట్

హైదరాబాద్: మేడ్చల్ లో ఆదివారం పట్టపగలు జరిగిన ఉమేశ్ హత్య కేసు వివరాలను డీసీపీ కోటిరెడ్డి వివరించారు. ఈ కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశామని చెప్పారు. నిందితుల నుంచి 2 కత్తులు, 4 ఫోన్లు, 2 బైక్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు.

2లో

## ఆ బిల్లుపై మోదీని ఒప్పించే దమ్ముందా.. సంజయ్?: మహేశ్ కుమార్ గౌడ్ సవాల్




2లో

## కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు.. ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక పూజలు



: ఇవాళ బీఆర్ఎస్ పార్టీ అధినేత పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు, విదేశాల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎన్ఆర్ఐలు తెలంగాణ రాష్ట్ర సాధకుడి పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్నారు. పలు ప్రాంతాల్లో వేదికలు ఏర్పాటు చేసి కేకులు కట్ చేస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ , కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత కూడా తన తండ్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని నందినగర్‌లోగల వారి నివాసం సమీపంలో ఉన్న వీరాంజనేయ స్వామి ఆలయంలో కవిత ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం ఉదయం స్థానిక బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆలయానికి వెళ్లిన కవిత.. తన తండ్రి ఆయురారోగ్యం కోసం ప్రత్యేక పూజ నిర్వహించారు. కవిత పూజలు చేసిన దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు.




## వివాహ వేడుకలో పూలదండలు, ఉంగరాలు మార్చుకున్న కేసీఆర్ దంపతులు

వివాహ విందుకు హాజరైన కేసీఆర్ దంపతులు.. అతిథుల సమక్షంలో ఒకరికొకరు పూల దండలు, ఉంగరాలు మార్చుకున్నారు. ఈ అపురూప సన్నివేశం సిద్ధిపేట జిల్లాలో గజ్వేల్‌లో సోమవారం జరిగింది. ఓ వివాహ వేడుకకు కేసీఆర్.. సతీమణి శోభతో కలిసి అతిథిగా హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించారు. ఇదే రోజు కేసీఆర్ పుట్టినరోజు కావడంతో కల్యాణ వేదిక వద్దే అప్పటికప్పుడు వేడుకకు పెళ్లివారు ఏర్పాట్లు చేశారు. పెళ్లికి వచ్చిన అతిథుల శుభాకాంక్షల మధ్య.. కేసీఆర్ దంపతులు పూల దండలు, ఉంగరాలు మార్చుకున్నారు.

# కేసీఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగం



- కేసీఆర్‌కి తెలంగాణ ప్రజలతో తల్లీబిడ్డల బంధం ఉంది.
- 15 ఏళ్ల వయస్సులోనే “జై తెలంగాణ” అని నినదించిన నాయకుడు.
- అన్ని పదవులు త్యాగం చేసి తెలంగాణ కోసం పోరాడిన నేత.
- హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహణ.
- భారీ కేక్‌ను కట్ చేసి వేడుకలో పాల్గొన్నారు.
- ప్రొఫెసర్ జయశంకర్ వంటి ప్రముఖులు కేసీఆర్ వెంట

2 లో

## కేసీఆర్ నాకు మాత్రమే కాదు.. యావత్ తెలంగాణ జాతికి హీరో:



2 లో

## మహా కుంభాభిషేక ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న ధన్ పాల్



**కరపత్రం నిజామాబాద్,ఫిబ్రవరి 17 :**
వైశ్యకుల గురువు శ్రీ సంస్థాన్ హళదీపుర వైశ్య పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ హళదీపుర వామనాశ్రమ మహాస్వామి వారి మంగళ శాసనములతో మహా కుంభాభిషేక ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం సోమవారం నగరంలోని ఆర్యవైశ్య సంఘం కిషన్ గంజ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొని శ్రీ సంస్థాన్ హళదీపుర వైశ్య పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ హళదీపుర వామనాశ్రమ మహాస్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా స్వామి దివ్య మంగళ శాసనములతో అమ్మవారికి విశేష వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి మూలమంత్ర శ్రీ సూక్త సంపుటీకరణ పారాయణ హెూమం, ఆర్యవైశ్యుల కుటుంబాల్లో పిల్లల వివాహాలు ఆలస్యముగా జరగడము దృష్టిలో ఉంచుకొని వివాహము కాని అమ్మాయిలు,అబ్బాయిల సత్సంకల్పముతో ఉదయం సామూహిక గిరిజా కళ్యాణము, అమ్మవారికి 108 దంపతులచే విశేష సామూహిక లక్ష పుష్పార్చన, పూజ్యస్వామి వారి అనుగ్రహ భాషణము, మంగళహారతి, మహామంత్ర పుష్పము,మహదాశీర్వచనం,తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్లు పార్శి ఆత్మరాం గుప్తా,పెద్ది రాజేందర్ గుప్తా,పెండ్యాల శ్రీనివాస్ గుప్తా,పాల్తి రవికుమార్ గుప్తా,పార్శి రాఘవేందర్ గుప్తా, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, భక్తులు పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్ ని సన్మానించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**కరపత్రం నిజామాబాద్ టౌన్,ఫిబ్రవరి 17 :**
నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు సాధించిన తర్వాత మొదటిసారిగా నగరానికి వచ్చిన పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురిని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మి నారాయణ,బీజేపీ నాయకులు మఠం పవన్,బట్టికిరి ఆనంద్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థి వంగా మహేందర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు

– ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెంట అంజయ్య...

**కరపత్రం నిజామాబాద్ ఫిబ్రవరి 17 :**
కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి,పిఆర్ టియు బలపరిచిన వంగ మహేందర్ రెడ్డి కి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు పెంట అంజయ్య,గౌరవధ్యక్షులు మోతె సాయన్నలు తెలిపారు.ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇవ్వడంతో రాష్ట్ర శాఖ ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు.ఈ నెల 17న సోమవారం జిల్లాల పర్యటనలో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో సమావేశమై ప్రతి ఒక్క ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయుడు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వంగ మహేందర్ రెడ్డి కి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర అధ్యక్షుడు అంజయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రామచందర్ గైక్వాడ్, అటోలి భూషణ్, రాష్ట్ర కోశాధికారి సుశీల్ కుమార్,బైండ్ల శ్రీనివాస్,ఎన్ రాజు,సవిత,మమత,సౌందర్య,సంతోష్,ముకుంద్ తదితరులు పాల్గొన్నారు.



## తమ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**కరపత్రం నిజామాబాద్ ఫిబ్రవరి 17 :**
తమ భూమిని కబ్జా చేసి బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు.నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు రమేష్,గజ్జల గంగమణిలు మాట్లాడుతూ,నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట గ్రామ శివారులో 1292సర్వేనెంబర్ లో గల తమ 11 గుంటల భూమిని గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారని వారు ఆరోపించారు.భూమిని కబ్జా చేసుకోవడమే కాకుండా కంచె వేసుకున్నారని,దీనిపై ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు.తనకు రాజకీయ అండదండలు ఉన్నాయని,ఎక్కడికి వెళ్లినా నన్నెవరూ ఏం చేయలేరని అన్నారు.తమకు అతని నుండి ప్రాణహాని ఉందని,ఉన్నతాధికారులు శ్రీనివాస్ రెడ్డి చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.




# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్

**కరపత్రం కామారెడ్డి, ఫిబ్రవరి 17**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అశిష్ సాంగ్వన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా, వ్యక్తిగత సమస్యలు సమస్యలపై ప్రజావాణిలో 58 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తమ శాఖలకు సంబంధించిన పనులను అందిత్యం పర్యవేక్షించాలని, తహసిల్దార్లు ఎల్ఆర్ఎస్ ధరణి వంటి వాటిని పరిశీలించాలని, మండల పరిషత్ అధికారులు ప్రాపర్టీ టాక్సు, పరిశుద్ధం నర్సరీ మొక్కల పెంపకం పై సమీక్షలు నిర్వహించి చర్యలు తీసుకోవాలన్నారు. పత్రికలలో వచ్చిన ప్రతికూల వార్తలకు సంబంధిత శాఖ అధికారులు రీసైన్డర్స్ ఇవ్వాలని సూచించారు . సమగ్ర ఇంటింటి



కుటుంబసభ్యులు పాల్గొని కుటుంబాల వివరాలు ఈనెల 28 వరకు నమోదు చేసుకోవచ్చుని, మండల అభివృద్ధి కార్యాలయాలు మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాల్లో పూర్తి వివరాలతో నమోదు చేసుకోవచ్చని, ఏమైనా సందేహాలు ఉంటే 040-21111111 టోల్ ఫ్రీ నెంబర్ కు



చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, సీఈవో చందర్ నాయక్, ఎక్సైజ్ జిల్లా అధికారి హనుమంతరావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు...

– దేశానికే రాష్ట్రాన్ని దిక్సూచిగా మార్చిన మహానాయకుడు కేసీఆర్... మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్

**కరపత్రం బాన్సువాడ ఫిబ్రవరి 17**

బాన్సువాడ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను గ్రామ గ్రామాన బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్ శివారులో గల వెంకటేశ్వర ఆలయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ఆవరణలో వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.

**బాన్సువాడలో పండగల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు**

బాన్సువాడ పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన పురస్కరించుకొని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో





కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవడమే కాకుండా దేశానికి దిక్సూచిగా మారిందన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధి పరిచిన మహానాయకుడు కెసిఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ఉద్యమాన్ని ముందుండి నడిపించిన మహా నాయకుని





పుట్టినరోజున కార్యకర్తలు ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు.అనంతరం మాతా శిశు ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, పార్టీ కార్యాలయ ఆవరణలో వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మోచి గణేష్, సాయిబాబా, చాకలి సాయిలు,రమేష్ యాదవ్, నర్సింలుగౌడ్, శ్రీను, ఆనంద్ గౌడ్, సంజీవ్ యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కర్నాటి యాదగిరన్న త్యాగాల వారసత్వాన్ని కొనసాగిద్దాం

– సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ రాష్ట్ర సభ్యులు రామచంద్రన్,రమ...

**కరపత్రం నిజామాబాద్ టౌన్,ఫిబ్రవరి 17 :**
ఆదర్శ కమ్యూనిస్టు,సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ యాదగిరి సంతాప సభను పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించారు.ముందుగా పార్టీ శ్రేణులు కామ్రేడ్ యాదగిరన్న చిత్రపటానికి పూలమాలలు వేసి,రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళి అర్పించారు. ఈ సంతాప సభకు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అధ్యక్షత వహించారు.ముఖ్య వక్తలుగా వచ్చిన సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కేజీ రామచందర్,కే.రమ లు మాట్లాడుతూ,ప్రభుత్వ ఉద్యోగాన్ని తృణప్రాయంగా త్యజించి,జీవితాంతం విప్లవోద్యమమే జీవితంగా,ఆదర్శవంతంగా బ్రతికిన కామ్రేడ్ యాదగిరన్న కమ్యూనిస్టు శ్రేణులకు ఆదర్శమన్నారు.పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా దాదాపు 33 ఏళ్లుగా ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా నాలుగు దశాబ్దాలకు పైగా జిల్లా కార్యదర్శిగా పనిచేశారన్నారు. అలుపెరుగని,చెక్కుచెదరని దృఢవిశ్వాసంతో ప్రజాపంథా రాజకీయ అవగాహన వెనుక




నిలబడ్డ కామ్రేడ్ యాదగిరన్న అంకితభావ జీవితం ఎంతో ఆదర్శవంతమైందన్నారు. జీవితాంతం ఆదర్శంగా నిలిచి,మరణించిన తర్వాత కూడా వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం తమ శరీరాన్ని,మరొకరి చూపు కోసం తన నేత్రాలను దానంచేశారన్నారు.కామ్రేడ్ యాదగిరన్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విప్లవ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో చురుకైన పాత్ర వహించాడన్నారు.ఎమర్జెన్సీ సమయంలో పార్టీ నిర్ణయం మేరకు ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలివేసి,రహస్య జీవితానికి వెళ్ళాడన్నారు.ఉద్యమమే వృత్తిగా,ప్రవృత్తిగా ఆదర్శ కమ్యూనిస్టుగా బ్రతికిన కామ్రేడ్ కర్నాటి యాదగిరన్నకు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ విప్లవ జోహార్లు అర్పిస్తున్నదన్నారు.కామ్రేడ్ యాదగిరన్న త్యాగపూరిత ధైర్య సాహసాల జీవితాన్ని గుర్తు చేసుకొని,ఆ త్యాగాల తరపు వారసత్వాన్ని నిలుపుటకు కృషి చేయడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.అరుణోదయ కళాకారులు తమ పాటలతో నివాళి అర్పించారు.ఈ సంతాప సభలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి.ప్రభాకర్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.నరేందర్,పి.రామకృష్ణ నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి.దేవారం బోధన్ డివిజన్ కార్యదర్శి డి.రాజేశ్వర్,నగర కార్యదర్శి ఎం.సుధాకర్,జిల్లా నాయకులు గంగాధర్,ముత్తెన్న,సాయన్న,మల్లేష్,సురేష్,కిషన్ ,సత్తెక్క,డి.కిషన్,రమేష్,మురళి,వివిధ పార్టీల ప్రజాసంఘాల నాయకులు కార్మికులు రైతులు రైతుకూలీలు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెక్యులరిజం పేరుతో దాచిపెట్టిన
# భారత చరిత్ర వెలుగు చూస్తున్నది

## రంజని సతీష్ రివ్యూ

దక్కన్, మహారాష్ట్ర ప్రాంతాలపై మొఘల్ రాజుల దండయాత్రను ఎదురించిన ఛత్రపతి శివాజీ కుమారుడైన ఛత్రపతి సంభాజీ మహారాజ్ స్వరాజ్య స్థాపనకు కంకణం కట్టుకొంటాడు. అక్బర్, ఔరంగజేబ్ సేనల దాడులను సంభాజీ విజయవంతంగా తిప్పికొడుతాడు. సంభాజీ ఆధిక్యాన్ని జీర్ణించుకోలేని మొఘల్ రాజులు.. మరాఠా రాజ్యంపై దండెత్తి సంభాజీ మహారాజ్‌పై యుద్ధం ప్రకటిస్తారు. ఔరంగజేబ్ కు నిద్రలేని రాత్రులను సృష్టిస్తాడు.స్వరాజ్య స్థాపన కోసం మరాఠా చక్రవర్తులైన శివాజీ, సంభాజీ ఎలాంటి సాహసాలు ప్రదర్శించారు. మరాఠా ప్రజల కోసం ఎలాంటి సుభిక్ష పాలన చేశారు? తండ్రి శివాజీ అడుగు జాడల్లో నడుస్తూ స్వరాజ్య స్థాపనకు ఛత్రపతి సంభాజీ మహారాజ్ ఎలాంటి యుద్ధ వ్యూహాలు రచించాడు. అత్యంత బలమైన మొఘల్ సేనలను సంభాజీ మహారాజ్ ఎలా ఎదురించాడు? ఈ యుద్దంలో సంభాజీకి ఆయన సతీమణి మహారాణి యేసుభాయి ఎలాంటి నైతిక మద్దతు ఇచ్చారు? చివరకు మొఘల్ అహంకారాన్ని తన పోరాట నైపుణ్యం, మరాఠా పౌరుషాన్ని ఎలా ప్రదర్శించాడనే సినిమా కథ.

దర్శకుడు లక్ష్మణ్ రామచంద్ర ఉటేకర్ ఎంచుకొన్న కథ, దానికి తగినట్టుగా రాసుకొన్న స్క్రీన్ ప్లేతోనే సినిమా విజయాన్ని రుచి చూసిందని చెప్పవచ్చు. దర్శకుడు విజన్ ప్రకారం కథను యుద్ధంతో మొదలుపెట్టి హై యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించాడు. తొలి సీన్ నుంచే యాక్షన్, ఎమోషన్స్, ఫ్యామిలీ వాల్యూస్‌తో సినిమాను మరింత భావోద్వేగంగా మలిచాడు. తొలి భాగంలో ఎమోషన్స్, పాత్రల చేత చెప్పించిన డైలాగ్స్ పూర్తిగా డామినేట్ చేశాయనే చెప్పాలి.

ఛావా సినిమా సెకండాఫ్ విషయానికి వస్తే... పూర్తి స్థాయిలో వార్ సీక్వెన్స్ చాలా అద్భుతంగా తెరకెక్కించారు. ఇండియన్ స్క్రీన్ పై కొత్తగా ఉండే విధంగా సన్నివేశాలను తీర్చి దిద్దారు. సినిమాలో చివరి 45 నిమిషాలపాటు ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్ ఎపిసోడ్ సినిమాకు ప్రాణంగా నిలిచింది. సంభాజీ మహారాజ్, అతడి ముఖ్య నాయకుల చేత చెప్పించిన డైలాగ్స్ రోమాలు నిక్కబొడిచేలా ఉంటాయి. క్లైమాక్స్ సన్నివేశాలు దేశభక్తిని రగిలించే విధంగా, పౌరుషాన్ని వెల్లగక్కే విధంగా డైరెక్టర్ డిజైన్ చేయడం సినిమాను మరో లెవెల్‌కు తీసుకెళ్లిందని చెప్పవచ్చు.

నటీనటుల పెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. వికీ కౌశల్ తన




నట విశ్వరూపాన్ని చూపించాడు. ప్రతీ సన్నివేశంలో పౌరుషంగా, పవర్‌ఫుల్‌గా కనిపించాడు. ఈ సినిమా కోసం తన లుక్‌ను అద్భుతంగా డిజైన్ చేసుకోవడం స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. ఇక సినిమా చివరి 45 నిమిషాలపాటు స్క్రీన్ పైనుంచి కను రెప్పలు వాల్చకుండా చూసేలా తన నటనను ప్రదర్శించాడు. కొన్ని సీన్లలో సింహంలా గర్జించాడు. యుద్ధ సన్నివేశాల్లో మొఘల్ సేనలపై పులి దూకడం ఆయన టాలెంట్ ఏమిటో మరోసారి రుచి చూపించాడు.

ఇక సంభాజీ భార్యగా రష్మిక మందన్న మరోసారి పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. హైలీ ఎమోషనల్ క్యారెక్టర్‌లో జీవించారనే చెప్పాలి. ఆమె ఫెర్ఫార్మెన్స్ నేషనల్ క్రష్ ట్యాగ్‌ను మించి ఉందనే చెప్పాలి. ఇక ఔరంగజేబ్ కూతురు జీనత్ ఉన్నీసా బేగంగా దయానా పెంటీ తన కళ్లతోని.. క్రూరమైన హావభావాలను ప్రదర్శించి ఆకట్టుకొన్నది. ఔరంగజేబ్ పాత్రలో అక్షయ్ ఖన్నా మరోసారి అత్యంత భారమైన పాత్రలో మెప్పించాడు. మిగితా పాత్రల్లో నటించిన ప్రతీ ఒక్కరు ఆ పాత్ర స్వభావాన్ని అర్థం చేసుకొని జీవించారనే ఫీలింగ్ కల్పించారు.

ఓటీటీ న్యూస్ గాసిప్స్ టెలివిజన్ బాక్సాఫీస్ రిపోర్టు లేటేస్ట్ న్యూస్ పాలిటిక్స్ హీరోయిన్ గ్యాలరీ న్యూస్ ఓటీటీ న్యూస్ గాసిప్స్ టెలివిజన్ బాక్సాఫీస్ రిపోర్టు లేటేస్ట్ న్యూస్ పాలిటిక్స్ హీరోయిన్ సినిమా రివ్యూ గ్యాలరీ న్యూస్ ఛావా మూవీ రివ్యూ అండ్ రేటింగ్.. సింహంలా గర్జించిన వికీ కౌశల్.. రష్మిక పెర్ఫార్మెన్స్ ఎలా 3.5/5 నటీనటులు: వికీ కౌశల్, రష్మిక మందన్న, అక్షయ్ కుమార్, అశుతోష్ రాణా, దివ్య దత్తా, దయానా పెంటి, వినీత్ కుమార్ సింగ్ తదితరులు స్క్రీన్ ప్లే, దర్శకత్వం: లక్ష్మణ్ రామచంద్ర ఉటేకర్ నిర్మాతలు: దినేశ్ విజన్ సినిమాటోగ్రఫి: సౌరభ్ గోస్వామి ఎడిటింగ్: మనీష్ ప్రధాన్ మ్యూజిక్: ఏఆర్ రెహ్మాన్ బ్యానర్: మడోక్ ఫిల్మ్స్ రిలీజ్ డేట్: 2025-02-14 దక్కన్, మహారాష్ట్ర ప్రాంతాలపై మొఘల్ రాజుల దండయాత్రను ఎదురించిన ఛత్రపతి శివాజీ కుమారుడైన ఛత్రపతి సంభాజీ మహారాజ్ (వికీ కౌశల్) స్వరాజ్య స్థాపనకు కంకణం కట్టుకొంటాడు. అక్బర్, ఔరంగజేబ్ సేనల దాడులను సంభాజీ తిప్పి విజయవంతంగా తిప్పికొడుతాడు. సంభాజీ ఆధిక్యాన్ని జీర్ణించుకోలేని మొఘల్ రాజులు.. మరాఠా రాజ్యంపై దండెత్తి సంభాజీ మహారాజ్‌పై యుద్ధం ప్రకటిస్తారు. ఔరంగజేబ్ (అక్షయ్ ఖన్నా)కు నిద్రలేని రాత్రులను సృష్టిస్తాడు. ఛావా ఫస్ట్ రివ్యూ.. రష్మిక మందన్న ఫెర్ఫార్మెన్స్ ఎలా ఉందంటే? “ స్వరాజ్య స్థాపన కోసం మరాఠా చక్రవర్తులైన శివాజీ, సంభాజీ ఎలాంటి సాహసాలు ప్రదర్శించారు. మరాఠా ప్రజల కోసం ఎలాంటి సుభిక్ష పాలన చేశారు? తండ్రి శివాజీ అడుగు జాడల్లో నడుస్తూ స్వరాజ్య స్థాపనకు ఛత్రపతి సంభాజీ మహారాజ్ ఎలాంటి యుద్ధ వ్యూహాలు రచించాడు. అత్యంత బలమైన మొఘల్ సేనలను సంభాజీ మహారాజ్ ఎలా ఎదురించాడు? ఈ యుద్దంలో సంభాజీకి ఆయన సతీమణి మహారాణి యేసుభాయి ఎలాంటి నైతిక మద్దతు ఇచ్చారు? చివరకు మొఘల్ అహంకారాన్ని తన పోరాట నైపుణ్యం, మరాఠా పౌరుషాన్ని ఎలా ప్రదర్శించాడనే సినిమా కథ. పరువు కాపాడాడు దర్శకుడు లక్ష్మణ్ రామచంద్ర ఉటేకర్ ఎంచుకొన్న కథ, దానికి తగినట్టుగా రాసుకొన్న స్క్రీన్ ప్లేతోనే సినిమా విజయాన్ని రుచి చూసిందని చెప్పవచ్చు. దర్శకుడు విజన్ ప్రకారం కథను యుద్ధంతో మొదలుపెట్టి హై యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించాడు. తొలి సీన్ నుంచే యాక్షన్, ఎమోషన్స్, ఫ్యామిలీ వాల్యూస్‌తో సినిమాను మరింత భావోద్వేగంగా మలిచాడు. తొలి భాగంలో ఎమోషన్స్, పాత్రల చేత చెప్పించిన డైలాగ్స్ పూర్తిగా డామినేట్ చేశాయనే చెప్పాలి. ఛావా మూవీ ట్విట్టర్ రివ్యూ.. రష్మిక, వికీ కౌశల్ మ్యాజిక్ వర్కవుట్ అయిందా?” ఛావా సినిమా సెకండాఫ్ విషయానికి వస్తే... పూర్తి స్థాయిలో వార్ సీక్వెన్స్ చాలా అద్భుతంగా తెరకెక్కించారు. ఇండియన్ స్క్రీన్ పై కొత్తగా ఉండే విధంగా సన్నివేశాలను తీర్చి దిద్దారు. సినిమాలో చివరి 45 నిమిషాలపాటు ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్ ఎపిసోడ్ సినిమాకు ప్రాణంగా నిలిచింది. సంభాజీ మహారాజ్, అతడి ముఖ్య నాయకుల చేత చెప్పించిన డైలాగ్స్ రోమాలు నిక్కబొడిచేలా ఉంటాయి. క్లైమాక్స్ సన్నివేశాలు దేశభక్తిని రగిలించే విధంగా, పౌరుషాన్ని వెల్లగక్కే విధంగా డైరెక్టర్ డిజైన్ చేయడం సినిమాను మరో లెవెల్‌కు తీసుకెళ్లిందని చెప్పవచ్చు. నటీనటుల పెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. వికీ కౌశల్ తన నట విశ్వరూపాన్ని చూపించాడు. ప్రతీ సన్నివేశంలో పౌరుషంగా, పవర్‌ఫుల్‌గా కనిపించాడు. ఈ సినిమా కోసం తన లుక్‌ను అద్భుతంగా డిజైన్ చేసుకోవడం స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. ఇక సినిమా చివరి 45 నిమిషాలపాటు స్క్రీన్ పైనుంచి కను రెప్పలు వాల్చకుండా చూసేలా తన నటనను ప్రదర్శించాడు. కొన్ని సీన్లలో సింహంలా గర్జించాడు. యుద్ధ సన్నివేశాల్లో మొఘల్ సేనలపై పులి దూకడం ఆయన టాలెంట్ ఏమిటో మరోసారి రుచి చూపించాడు. “ ఛావా మూవీకి తొలి రోజు ఎన్ని కోట్ల కలెక్షన్లంటే? రష్మిక మందన్న మ్యాజిక్ పనిచేస్తుందా” ఇక సంభాజీ భార్యగా రష్మిక మందన్న మరోసారి పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. హైలీ ఎమోషనల్ క్యారెక్టర్‌లో జీవించారనే చెప్పాలి. ఆమె ఫెర్ఫార్మెన్స్ నేషనల్ క్రష్ ట్యాగ్‌ను మించి ఉందనే చెప్పాలి. ఇక ఔరంగజేబ్ కూతురు జీనత్ ఉన్నీసా బేగంగా దయానా పెంటీ తన కళ్లతోని.. క్రూరమైన హావభావాలను ప్రదర్శించి ఆకట్టుకొన్నది. ఔరంగజేబ్ పాత్రలో అక్షయ్ ఖన్నా మరోసారి అత్యంత భారమైన పాత్రలో మెప్పించాడు. మిగితా పాత్రల్లో నటించిన ప్రతీ ఒక్కరు ఆ పాత్ర స్వభావాన్ని అర్థం చేసుకొని జీవించారనే ఫీలింగ్ కల్పించారు. సాంకేతిక విభాగాల పనితీరు విషయానికి వస్తే.. ఈ చిత్రానికి ఏఆర్ రెహ్మాన్ అందించిన మ్యూజిక్ సన్నివేశాలను భారీగా ఎలివేట్ చేసింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్, పౌరుషాన్ని రగిలించే పాటలు సినిమాకు అత్యంత బలంగా నిలిచాయి. సౌరభ్ గోస్వామి అందించిన సినిమాటోగ్రఫి సినిమాను హాలీవుడ్ మూవీని మించి ఉందనే ఫీలింగ్ కల్పించింది. మడోక్ బ్యానర్, దినేష్ విజన్ అనుసరించిన నిర్మాణ విలువలు హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. ఛావా చిత్రం ఓవరాల్‌గా దేశభక్తిని చాటిచెప్పే ఎమోషనల్ వార్ డ్రామా. ఈ సినిమాలో యాక్షన్ సన్నివేశాలు, డైలాగ్ పార్ట్ అత్యున్నత అంశాలుగా మారాయి. అలాగే మరాఠా యోధులు స్వరాజ్య స్థాపన కోసం ఎలాంటి త్యాగాలకు ఒడిగట్టారనే విషయాన్ని చాలా భావోద్వేగంగా చెప్పారు. చరిత్రను తెలుసుకొనే వారు, అలాగే మొఘల్ పాలనలో అరాచకాలను గ్రహించాలనుకొంటే ఈ సినిమాను తప్పకుండా చూడాలి. వికీ కౌశల్, రష్మిక మందన్న తమ నటనతో ఈ సినిమాను మరో రేంజ్‌కు తీసుకెళ్లారు. ఈ సినిమాను థియేటర్‌లోనే చూస్తే మంచి అనుభూతి కలుగుతుంది. డొంట్ మిస్ ఇట్.

## తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు గారికీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఐలాపూర్ మాణిక్ యాదవ్

**కరపత్రం దినపత్రిక ప్రతినిధి జింక గణేష్ ఫిబ్రవరి 17:**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కేసీఆర్ గారికి జన్మదిన సందర్భంగా వారి నివాసమైన ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన వేడుకలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఐలాపూర్ మాణిక్ యాదవ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మళ్లి కేసీఆర్ సీఎం కావాలని ఆయన జన్మదిన సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో ఐలాపూర్ మాణిక్ యాదవ్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మెనూ ప్రకారమే పిల్లలకు పౌష్టిక భోజనం అందించాలి

### -సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్

**కరపత్రం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17**
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలం బొంబాయిగూడ లో అంగన్వాడీ కేంద్రాన్ని సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ సందర్శించి పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన పౌష్టికా ఆహారం అందించి పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని విద్యాబోధన అందిస్తూ బాధ్యతగా చూసుకోవాలని అంగన్వాడి ఆయాలను కోరారు



## జాతీయ విశిష్ట సేవ పురస్కారం అందుకున్న కొమ్మదత్తు

### - విశ్వ ఆర్ట్స్ సంస్థ అధినేత లయన్ డా.రంజిత్,మాజీ న్యాయమూర్తి మధుసూదన్,డా.జె.కే. రాజేంద్ర చేతుల మీదుగా గౌరవ పురస్కారం

**కరపత్రం తెలుగు దినపత్రిక ఫిబ్రవరి 17, ఉమ్మడి మెదక్ జిల్లా**
హైదరాబాదులోని సార్వత్రిక పరిషత్ లో విశ్వ ఆర్ట్స్ ఆధ్వర్యంలో డా.రంజిత్ నేతృత్వంలో వివిధ రంగాల్లో ప్రావీణ్యత గలిగిన వ్యక్తుల సేవలను గుర్తించి ప్రతిష్టాత్మకమైనటువంటి జాతీయస్థాయి పురస్కారాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మాజీ న్యాయమూర్తి మధుసూదన్, సినిమా హీరో భానుచందర్,సంస్థ అధినేత లయన్ డా.రంజిత్, డా. వీర భోగ వసంత రాయల చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్రం కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం తాండూర్ గ్రామానికి చెందిన కొమ్మ దత్తుకు ప్రముఖ సామాజిక సంఘ సేవకులు, ప్రాచీన కళా పోషణతో పాటు, సామాజిక సేవ, ప్రముఖ హార్మోనిస్ట్, ప్రముఖ జానపద కళాకారుడిగా, కవిగా, వ్యాసకర్తగా, ఉపన్యాసకుడిగా, ప్రముఖ ఆధ్యాత్మిక చింతన కలిగిన భక్తుడిగా విశ్లేషకుడిగా, గ్రామీణ ద్వాక్రా ఉద్యోగిగా పలు రకాల విశిష్ట సేవలను అందిస్తూ సమాజ మార్పు కోసం పరితపించే వీరి సేవలను గుర్తించి విశ్వ ఆర్ట్స్ సంస్థ అధినేత లయన్ డాక్టర్ రంజిత్, హైదరాబాదులోని సార్వత్రిక పరిషత్ లోని ప్రముఖుల చేతుల మీదుగా జాతీయ విశిష్ట సేవా పురస్కారాన్నిఅందించడం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా జాతీయ విశిష్ట సేవ పురస్కార అవార్డు గ్రహీత కొమ్మ దత్తు మాట్లాడుతూ సమాజంలో నేను తలపెడుతున్న పలు సామాజిక,సాంస్కృతిక కార్యక్రమాల్లో కృషిని పరిగణలోకి తీసుకొని విశ్వ ఆర్ట్స్ అధినేత లయన్ డా.రంజిత్ ప్రతిష్టాత్మకమైన ఈ పురస్కారానికి ఎంపిక చేసి, తనకు అందించడం ఎంతో సంతోషంగా ఉందని, ఇలాంటి పురస్కారం రావడం ద్వారా కళా,సాంస్కృతిక రంగాల్లో మరింత సేవ చేసే బాధ్యత నా పైన పెరిగిందని ఆయన తెలిపారు.అదే విధంగా భగవంతుడు రామస్వామి దేవుని ఆశీర్వాదంతో సమాజంలో మరిన్ని విజయాలు సాధించుటకు శక్తిని ఇవ్వాలని భగవంతుని కోరుకుంటూ, సమాజ సేవలో నా తల్లి గుండమ్మ సంపూర్ణ సహకారంతో నేను తలపిటే ప్రతి సామాజిక కార్యక్రమానికి నా వెన్న అంటూ ఉంటూ ప్రోత్సహించి అదేవిధంగా ప్రతి కార్యక్రమానికి సహకరిస్తున్న నా కుటుంబ సభ్యులైనటువంటి నా భార్య భాగ్యశ్రీ,నా పిల్లల సంపూర్ణ సహకారం కారణమని అందుకే ఈ అవార్డు పురస్కారాన్ని నా కుటుంబ సభ్యులకు అంకితం చేస్తున్నానని తెలిపారు.నేను తల పెట్టే అనేక సామాజిక కార్యక్రమాలకు సంపూర్ణ సహకారాన్ని అందించిన నా గురువర్యులకు,నా స్నేహితులకు, ముఖ్యంగా నేను తల పెట్టే సామాజిక దైవచింతన ప్రతి కార్యక్రమాలను సమాజానికి ప్రత్యేకంగా పత్రిక ద్వారా పరిచయం చేస్తూ సహకరిస్తున్న పాత్రికేయులకు ఈ సందర్భంగా పేరుపేరున అభివందనాలు తెలియజేస్తున్నాని తెలిపారు.



## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**కరపత్రం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17**
బెల్లంపల్లి పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో బెల్లంపల్లి టిఆర్ఎస్ పార్టీ కార్యలయం లో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు భాగంగా కేక్ కట్ చేసి మొక్కలు నాటడం జరిగింది,దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ కేసీఆర్ ప్రజల ఆశీర్వాదం ఎల్లవేళలా ఉంటుందని,వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ముందు ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారికి బెల్లంపల్లి నియోజకవర్గ తరఫున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. అలాగే స్థానిక కోదండ రామాలయంలో వారు నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని పూజలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ టౌన్ ప్రెసిడెంట్ నూనెటి సత్యనారాయణ బిఆర్ఎస్వి జిల్లా ప్రెసిడెంట్ బడికల శ్రావణ్ మాజీ ఎంపీపీ సుభాష్ రావు టౌన్ యూత్ ప్రెసిడెంట్ సబ్బాని అరుణ్ టౌన్ మైనారిటీ ప్రెసిడెంట్ అలీ టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ గోడిసేల మణి పట్టణ నాయకులు ఆవుల కొమరయ్య సుందర్ రావు, సాజిద్ ఖలీల్ పాషా కలీం ఖలీల్ కొమ్మెర లక్ష్మణ్ మల్లయ్య మణి మహేష్ సురేష్ సతీష్ లడ్డు మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

